
ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధే లక్ష్యంగా...
నిరంతరం శ్రమిస్తున్న
గౌ॥శ్రీ డా॥ కడియం కావ్య వరంగల్ MP గారికి
మరియు రాజకీయాల్లో నీతి నిజాయితీకి, ఆదర్శంగా నిలుస్తున్న
మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ MLA
గౌ॥శ్రీ కడియం శ్రీహరి గారికి మరియు
వరంగల్ పార్లమెంట్ ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు
సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు...
కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు
మహాలక్ష్మి పథకం
రైతు భరోసా
గృహజ్యోతి
ఇందిరమ్మ ఇళ్ళు
యువ వికాసం
చేయూత
డా॥ కడియం కావ్య
వరంగల్ M.P.
6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ... పేద ప్రజలకు భరోసానిస్తూ... అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గం


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా... పేద, బడుగు బలహీన వర్గాల
అభ్యున్నతి ధ్యేయంగా.. నిరంతరం ప్రజాశ్రేయస్సుకోసం తపిస్తున్న
పాలకుర్తి MLA శ్రీమతి యశస్విని రెడ్డి గారికి,
కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు శ్రీమతి ఝాన్సీ రెడ్డి గారికి
మరియు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు,
పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులకు
సద్దుల బతుకమ్మ, దసరా,
దీపావళి శుభాకాంక్షలు...
కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు
మహాలక్ష్మి పథకం
రైతు భరోసా
గృహజ్యోతి
ఇందిరమ్మ ఇళ్ళు
యువ వికాసం
చేయూత
శ్రీమతి యశస్విని రెడ్డి
పాలకుర్తి M.L.A.
శ్రీమతి ఝాన్సీ రెడ్డి
రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు
6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ... పేద ప్రజలకు భరోసానిస్తూ... అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ

దేశ విచ్ఛిన్నానికి కాంగ్రెస్ పార్టీ కుట్ర

● పేదల బతుకు మార్చడమే ప్రధాని మోదీ లక్ష్యం ● బీఆర్ఎస్ వైఫల్యంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ● బీజేపీ క్రమశిక్షణా సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు

హనుమకొండ టౌన్, అక్టోబరు 9: దేశ విచ్ఛిన్నానికి కాంగ్రెస్ పార్టీ కుట్రపన్నుతోందని బీజేపీ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు ఆరోపించారు. హంటర్‌రోడ్డులో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ.. మూడేళ్లుగా దేశంలో అలజడి సృష్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. అధికారమే లక్ష్యంగా దేశాన్ని అంధకారంలోకి నెట్టేవిధంగా, దేశ భద్రతకు ముప్పు వాటిల్లేవిధంగా వ్యవహరిస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ఒక లక్షా 89వేల కశ్మీర్ పండిట్‌ల ఊచకోత జరిగిందన్నారు. జమైతే ఇస్లామి, హరియత్ అనే సంఘాలు జమ్మూకశ్మీర్‌లో భారత్ పథకాలను అమలు చేయకుండా అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. అలాంటి సంఘాలకు కాంగ్రెస్ మద్దతిస్తూ దేశ విచ్ఛిన్నానికి పాల్పడుతోందని ఆరోపించారు. పంజాబ్‌లోని మిలిటరీ బేస్‌పై జరిగిన ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను విడుదల చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం దారుణమన్నారు. దేశంలో నిత్యం నరమేధం జరగాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. విద్వేషాలు, వినాశకాల కోసం కాంగ్రెస్ తహతహలాడుతుంటే.. దేశ అభివృద్ధే ధ్యేయంగా బీజేపీ పనిచేస్తోందని అన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి, దేశ విభజనకు అడ్డుపడే వ్యక్తులకు మద్దతినిచ్చినప్పటికీ జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ నాలుగు సీట్లకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. హరియాణా ప్రజలు బీజేపీకి హ్యాట్రిక్ తీర్పు ఇచ్చి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారని ధర్మారావు అన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న మార్తినేని ధర్మారావు

బీఆర్ఎస్ బలహీనతల వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచిందని ధర్మారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో విధ్వంసమే తమ పంథాగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మూసీ నది పరిసరాలలో గత కాంగ్రెస్ పాలనలోనే అనుమతులు ఇచ్చి.. ఇప్పుడు కూల్చడం సరికాదన్నారు. ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి 13 జీవోలను బీఆర్ఎస్, కాంగ్రెస్ తీసుకువచ్చాయని అన్నారు. రాష్ట్రంలో భయానక రాజకీయాలను చేస్తూ పేదలను భయభ్రాంతులకు గురిచేస్తోందని అన్నారు. పేదల ఇళ్ల జోలికి వస్తే బీజేపీ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని జోస్యం చెప్పారు. 25లక్షల ఇళ్లలో ఇంటికొకరికి బీజేపీ సభ్యత్వం ఇవ్వడమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందన్నారు. ఇప్పటికే దేశంలో 8కోట్ల సభ్యత్వ నమోదులు పూర్తి చేసుకుందన్నారు. ఈ నెల 15వరకు సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, గజ్జెల శ్రీరాములు, గురుమూర్తి శివకుమార్, పాపారావు, తిరుపతిరెడ్డి, కేశవరెడ్డి, సునిత తదితరులు పాల్గొన్నారు.


పదోన్నతి పొందిన ఉద్యోగులను సన్మానిస్తున్న ప్రశాంత్ వర్మ

జూనియర్ లైన్‌మన్ నుంచి అసిస్టెంట్ లైన్‌మన్‌గా..

పదోన్నతి పొందిన 30 మంది ఉద్యోగులకు సన్మానం

కాశీబుగ్గ జంక్షన్, అక్టోబరు 9: జూనియర్ లైన్‌మన్ ఉద్యోగం నుంచి అసిస్టెంట్ లైన్‌మన్‌గా పదోన్నతి పొందిన 30 మంది ఉద్యోగులను హరిత కాకతీయ హోటల్‌లో ఇన్‌స్పైర్ ఇండియా అకాడమీ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ బుధవారం శాలువాలు కప్పి సన్మానించారు. హనుమకొండలోని జేఎల్ఎం కోచింగ్ సెంటర్ అయిన ఇన్‌స్పైర్ ఇండియా అకాడమీలో కోచింగ్ తీసుకొని జేఎల్ఎంలుగా ఉద్యోగం సాధించిన 30 మంది పూర్వ విద్యార్థులు ఇటీవల అసిస్టెంట్ లైన్‌మన్‌లుగా పదోన్నతి పొందడంతో వారిని అభినందించి అకాడమీ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు కేక్ కట్‌చేసి, మిఠాయిలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా తాము కోచింగ్ అకాడమీలో శిక్షణ పొంది ఉద్యోగం సాధించిన అనుభవాలను పంచుకున్నారు. తమ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన వారిలో 70 శాతం మంది ఉద్యోగాలు సాధించడం తమకెంతో గర్వకారణమని అకాడమీ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ అన్నారు. తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థుల్లో పలువురు టీజీ ఎస్పీడీసీఎల్, ట్రాన్స్‌కో, జెన్‌కోలలో ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన తెలిపారు.


పనులు పరిశీలిస్తున్న కమిషనర్

నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పొరేషన్, అక్టోబరు 9: ఇంజనీరింగ్ సంబంధిత నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పనులు పూర్తిచేసి బిల్లుల కోసం సిద్ధంగాఉన్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హనుమకొండలోని హంటర్‌రోడ్డు, దుర్గాదేవి కాలనీ, వంగపహాడ్ కమ్యూనిటీ హాల్, యాదవనగర్‌లో అభివృద్ధి పనులతోపాటు వరంగల్‌లోని స్తంభంపెల్లి, గాడిపెల్లి, నక్కలపెల్లి, శంభునిపేట, రంగశాయిపేట ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరిగిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గ్రేటర్ పరిధిలో జరుగుతున్న కొన్ని అభివృద్ధి పనులలో కాంట్రాక్టర్లు నాసిరకం మెటీరియల్‌లో పనులు చేస్తున్నట్టు ఫిర్యాదులు అందుతున్నాయని, కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడితే బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజయ్య, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఇన్‌చార్జి ఈఈ సంతోష్‌బాబు, డీఈలు శ్రీకాంత్, రవికిరణ్, శానిటరి సూపర్‌వైజర్ నరేందర్, ఏఈలు పాల్గొన్నారు.


నర్సంపేటలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్


నర్సంపేటలో సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బిందెలతో నృత్యం చేస్తున్న బంజారా మహిళలు

బంజారాల సంస్కృతిని గుర్తించిన మోదీ

● మాజీ ఎంపీలు బీబీ పాటిల్, గరికపాటి మోహన్‌రావు ● నర్సంపేటలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

నర్సంపేట, అక్టోబరు 9: బంజారాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రధాని నరేంద్రమోదీ గుర్తించారని మాజీ ఎంపీలు బీబీ పాటిల్, గరికపాటి మోహన్‌రావు పేర్కొన్నారు. మహారాష్ట్రలోని పొరాగ్‌లో రూ.900 కోట్లతో మ్యూజియం నగారా భవన్‌ను నిర్మించనున్నట్టు ప్రధాని ప్రకటించిన నేపథ్యంలో నర్సంపేట పట్టణంలో బుధవారం మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. తొలుత ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ.. బంజారాల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రధాని నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ.. 21 రాష్ట్రాల్లో బీజేపీ పాలన కొనసాగుతోందని, అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమానికి ప్రధాని ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బీజేపీ నేత వినోద్‌రావు, బీజేపీ వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్, రావు పద్మ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, నేతలు కంభంపాటి ప్రతాప్, రేసు శ్రీనివాస్, వడ్డెపల్లి నర్సింహరాములు, శీలం సత్యనారాయణగౌడ్, పంజాల రాము, గూడూరు సందీప్, కొంపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమం సందర్భంగా బంజారా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బిందెలతో చేసిన సంప్రదాయ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



పురుగుల మందు తాగి ఆత్మహత్య


కిషన్‌రావు(ఫైల్)

ఐనవోలు, అక్టోబరు 9: పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెంకటాపురంలో చోటుచేసుకుంది. జఫర్‌గడ్ ఎస్సై రాంచరణ్ కథనం ప్రకార.. తుమ్మరపల్లి కిషన్‌రావు(55) కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. కుతూరు వివాహ సమయంలో అప్పులు చేశాడు. ఒక వైపు ఆరోగ్యం సహకరించకపోవడం మరోవైపు ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా జీవితంపై విరక్తిచెంది మంగళవారం పురుగుల మందు తాగాడు. కుటుంసభ్యులు గుర్తించి ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. భార్య నీలాభాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యం


వెంకటేశ్వర్లు

హనుమకొండ టౌన్, అక్టోబరు 9: రెడ్డికాలనీలో కిరాయి ఉంటున్న డక్క వెంకటేశ్వర్లు అదృశ్యమైనట్లు హనుమకొండ సీఐ సతీష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గీసుగొండ మండల ఊకల్ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు 7 ఏళ్లుగా రెడ్డికాలనీ నివాసం ఉంటున్నాడు. మతిస్థిమితం లేక మంగళవారం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఆచూకీ తెలిసిన వారు హనుమకొండ పీఎస్ నెంబర్ 8712686002, సీఐ 8712685113 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

డీఎస్సీ ఉద్యోగ నియామకాల్లో వర్గీకరణ చేయాలి

● ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ ● కలెక్టరేట్ ఎదుట నల్ల జెండాలతో నిరసన


కలెక్టరేట్ ఎదుట నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

న్యూశాయంపేట, అక్టోబరు 9: డీఎస్సీ ఉద్యోగ నియామకాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట తప్పినందుకు నిరసనగా ఎంఆర్‌పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు బుధవారం కలెక్టరేట్ ఎదుట నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని ప్రకటించారన్నారు. ప్రతీ నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలుజరిగేలా చూస్తామని, అందుకు అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకువస్తామని చెప్పారన్నారు. కానీ ఇప్పటికీ రెండునెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదని ఆరోపించారు. ఈ క్రమంలో డీఎస్సీ ద్వారా 11,062 ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని, ఏ ఉద్యోగ నియామకాలైనా ఎస్సీ వర్గీకరణ అమలుల్లోకి వచ్చేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బండారు బండారు సురేందర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు జన్ను దినేష్ మాదిగ, పుట్ట రవి మాదిగ, మంద రాజు మాదిగ, బొక్కల నారాయణ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, బొడ్డు శాంతి సాగర్ మాదిగ, కుమ్మరి రాజయ్య మాదిగ, చిలువేరు సంపత్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ శనిగరపు రవీందర్ మాదిగతోపాటు పెద్ద సంఖ్యలో ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.




రామప్ప ఆలయంలోని నందీశ్వరుడి వద్ద అందెశ్రీ

రామప్ప ఆలయాన్ని సందర్శించిన అందెశ్రీ

వెంకటాపూర్(రామప్ప), అక్టోబరు 9: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయాన్ని ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీ బుధవారం సందర్శించారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ తూర్పు ముఖద్వారంలో ఉన్న నందీశ్వరుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అక్కడి నుంచి సరస్సు వద్దకు చేరుకుని ప్రకృతి అందాలను తిలకించారు.

హోంగార్డు కూతురికి ఎంబీబీఎస్


వర్షితను అభినందిస్తున్న సీపీ

వరంగల్ క్రైం, అక్టోబర్ 9: వరంగల్ కమిషనరేట్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న గుంటికంటి కుమారస్వామి కూతురు వర్షిత ఎంబీబీఎస్ సీటు సాధించింది. కన్వీనర్ కోటాలో హనుమకొండలోని కొలంబో వైద్య కళాశాలలో సీటు సాధించిన వర్షిత బుధవారం సీపీ అంబర్ కిషోర్ ఝాను కలిసింది. వర్షితను ఆయన అభినందించారు.

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు





ములుగు జిల్లా ప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, రైతులకు, మహిళామణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు

ప్రజా పాలనలో ములుగు జిల్లాలో అభివృద్ధి వెలుగులు..



- ప్రభుత్వం ఏర్పాటుచేసిన 48గంటల్లోనే ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం.
- ములుగు జిల్లాలో 54.38లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం కల్పించాం.
- 48,493మంది లబ్దిదారులకు రూ.500లకే 90,290గ్యాస్ సిలిండర్ల సరఫరా చేశాం.
- ఆరోగ్యశ్రీ ద్వారా 3061మందికి రూ.6.31కోట్ల విలువైన వైద్యసేవలు అందించడం జరిగింది.
- గృహజ్యోతి పథకంలో 39,528కుటుంబాలకు 200యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా.
- 3790ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం.
- 23,857మంది రైతులకు రూ.194.57కోట్ల రుణాలను మాఫీ చేశాం.
- 11,584ధరణి భూ సమస్యలను పరిష్కరించాం.
- సన్న వడ్లకు క్వింటాకు రూ.500ల బోనస్ ఇవ్వడం జరుగుతుంది.
- 640 అంగన్‌వాడీ కేంద్రాలలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చాం.
- రూ.కోటి 34లక్షలతో బాలసదనం నిర్మాణం.
- వెంకటాపురం (నూగూరు) మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశాం.
- రూ.8కోట్ల 42లక్షలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారామౌలిక సదుపాయాలు కల్పించాం.
- 25ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నాం.
- ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళలను వ్యాపారంగా ప్రోత్సహిస్తున్నాం.
- రూ.250కోట్లతో మేడారం జాతర శాశ్వత అభివృద్ధికి ప్రణాలిక.
- గ్రామీణ రోడ్ల మరమ్మతులకు రూ.25.95కోట్లు మంజూరు.
- రూ.200కోట్లతో రహదారులు, వంతెనల నిర్మాణం.
- మారుమూల ప్రాంతాలలో కంటేనర్ ఆస్పత్రులు, పాఠశాలలను ఏర్పాటుచేసి ఆదివాసీలు, గిరిజనులకు విద్య, వైద్యాన్ని అందిస్తున్నాం.
- జాతీయ రహదారి విస్తరణకు రూ.300కోట్లు మంజూరు.
- ములుగుకు నర్సింగ్ కళాశాల మంజూరు.
- రూ.51లక్షలతో మంగపేటలో ఆర్టీసీ బస్టాండు నిర్మాణం.



గౌ. శ్రీమతి డా. ధనసరి అనసూయ సీతక్క గారు
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు



పైడాకుల అశోక్
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు
ములుగు



గౌ. శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



తాడ్వాయి మండలం పోచాపూర్‌లోగల కంటేనర్ ఆస్పత్రి



కన్నాయిగూడెం మండలం బంగారిపల్లెలోని కంటేనర్ పాఠశాల



కంటేనర్ పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న మంత్రి సీతక్క

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు - ములుగు జిల్లా



ప్రయాణ ప్రాంగణాలలో పనిచేయని 'మూడో కన్ను'

- పట్టించుకోని అధికారులు, వరుస చోరీలు
- బస్టాండ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్



బస్టాండ్‌లో పని చేయని సీసీ కెమెరాలు

బాలసముద్రం, అక్టోబరు 9: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్‌లల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఇదే అదనుగా దొంగలు వరుస చోరీలకు పాల్పడుతున్నారు. దీంతో బస్టాండ్‌లలో చోరీలకు ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా కెమెరాలు పనిచేయకపోవడంతో పోలీసు సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. రెండు నెలలుగా ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్‌లలో సీసీ కెమెరాలు మరమ్మతు చేయకపోవడంతో ఇటీవల జరుగుతున్న వరుస చోరీలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రయాణికుల సెల్‌ఫోన్లు, విలువైన వస్తువులు దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఫిర్యాదు చేసినా ఎలాంటి ఉపయోగం లేదని ప్రయాణికులు, బాధితులు వాపోతున్నారు.

హనుమకొండ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు బంద్

హనుమకొండ బస్టాండ్‌లో పోలీసులు 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. అధికారులు కెమెరాలను మరమ్మతు చేయించడం లేదు. హనుమకొండ నుంచి ఇతర రాష్ట్రాలకు ఎక్కువ మంది ప్రయాణం చేస్తుంటారు. ఈ మధ్యకాలంలో మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణం పెరిగింది. ప్రయాణికులు రద్దీగా ఉన్న క్రమంలో హనుమకొండ బస్టాండ్‌లో ఇటీవల కాలంలో వరుస చోరీలు జరిగినట్లు ప్రయాణికులు తెలిపారు. సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో చోరీలను నియంత్రించడంలో పోలీసు సిబ్బంది విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ, పోలీసు అధికారులు పనిచేయని సీసీ కెమెరాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఉమ్మడి వరంగల్ ఆర్టీసీ బస్టాండ్లలో సీసీ కెమెరాలు

హనుమకొండ జిల్లాలో 32 సీసీ కెమెరాలకు 12 మాత్రమే ఉన్నాయి. వరంగల్‌లో 32 సీసీలకు 31 కెమెరాలు పని చేస్తున్నాయి. జనగామలో 16 సీసీ కెమెరాలు ఉండగా 13, పరకాలలో 7 సీసీ కెమెరాలు 7 పనిచేస్తున్నాయి. మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్లలో సీసీ కెమెరాలు ఇప్పటి వరకు లేవని అధికారులు తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి చోరీల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు రక్షణ కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.. : రాజిరెడ్డి, ఏఎస్సై ఆర్టీసీ



హనుమకొండ బస్టాండ్‌లో కెమెరాలు పనిచేయడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లలో పనిచేయని సీసీ కెమెరాల వివరాలు ఉన్నతాధికారులకు అందించాం. త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.

సద్దుల సందడికి వేళాయే..

- బతుకమ్మ పండుగకు సర్వం సిద్ధం
- ముస్తాబైన చెరువులు, మైదాన ప్రాంతాలు
- నిమజ్జన ప్రాంతాల్లో విస్తృత ఏర్పాట్లు


హనుమకొండ చౌరస్తాలో పూలను కొనుగోలు చేస్తున్న మహిళలు

హనుమకొండ, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమైన సద్దుల బతుకమ్మ సంబరాలకు రంగం సిద్ధమైంది. తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా 9వ రోజున గురువారం సద్దుల బతుకమ్మ ఆడేందుకు మహిళలు సన్నద్ధం అవుతున్నారు. బతుకమ్మ పండగను అధికారికంగా నిర్వహిస్తుండడంతో సద్దుల బతుకమ్మకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ నగరంలో మహానగర పాలక సంస్థ, గ్రామాల్లో గ్రామ పంచాయతీలు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బతుకమ్మలు ఆడే అన్ని చోట్ల ప్రత్యేకంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలను కల్పిస్తున్నారు. బతుకమ్మలు ఆడే చెరువులు, మైదాన ప్రాంతాల పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాలను దారిమళ్లించే చర్యలు తీసుకుంటున్నారు.

పలు చోట్ల వేడుకలు

చెరువులు, ఆలయాలు, మైదాన ప్రాంతాలు సద్దుల బతుకమ్మ వేడుకలతో కళకళలాడనున్నాయి. పల్లెలు, పట్టణాలు మహిళల ఆట, పాటలతో సందడిగా మారనున్నాయి. వరంగల్, హనుమకొండ పట్టణాల్లోని ప్రధాన చెరువులు, కుంటలు, మైదానప్రాంతాల్లో పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ సంబరాలు జరుగుతాయి. వరంగల్ ఉర్సుగుట్ట వద్ద జరిగే సద్దుల బతుకమ్మ వేడుకల్లో లక్షమందికిపైగా మహిళలు పాల్గొంటారు. దేశాయిపేటలోని చిన్నవడ్డెపెల్లి చెరువు, వరంగల్ కోటలోని అగర్తల, గుండు చెరువు, కాశిబుగ్గలోని కోటిలింగాల గుడి, పద్మానగర్, గొర్రెకుంటలోని కట్టమల్లన్న చెరువు, వరంగల్‌లోని పోతననగర్, కొత్తవాడలోని తోటమైదానం, ఓసిటీలోని క్లబ్ హౌస్ తదితర ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు పెద్దఎత్తున జరుగుతాయి. అలాగే హనుమకొండలో పద్మాక్షిగుండం వద్ద భారీఎత్తున బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటుతాయి. ఈ వేడుకల్లో లక్షమందికిపైగా మహిళలు పాల్గొంటారని అంచనా. వడ్డెపల్లి చెరువు కట్ట, కాజీపేటలోని బంధం చెరువు, సోమిడిలోని ఊరచెరువు, హసన్‌పర్తిలోని పెద్ద చెరువు, భీమారంలోని ఊరచెరువు, రైల్వేకాలనీలోని ఆలయాల ప్రాంగణం, మడికొండలోని మెట్టుగుట్ట కింద, ధర్మసాగర్ చెరువు కట్ట, కడిపికొండ చెరువు తదితరచోట్ల సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలు పెద్దఎత్తున జరుగుతాయి. గ్రామాల్లో ముఖ్యంగా భీమదేవరపల్లి మండలంలో ముల్కనూరు బతుకమ్మ బండ, కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణం, వంగరలోని ఊరచెరువు, గట్లనర్సింగాపూర్ చెరువు, రత్నగిరి చెరువు, ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని చౌరస్తా వద్ద, కమలాపూర్ మండలం కేంద్రంలోని పెద్ద చెరువు, ఉప్పల్, శనిగరం, శాయంపేట మండలం కేంద్రంలోని తాళ్లకుంట, పరకాల పట్టణంలో పశువుల సంత, సీతారాంపురంలోని నల్ల చెరువు, దామెర చెరువు, ఆత్మకూరు మండలంలో కటాక్షపూర్, దామెర మండలాల్లోని చెరువులు, ఐనవోలు మండలంలో మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణం తదితర చోట్ల బతుకమ్మ సంబరాలు భారీ ఎత్తున జరుగుతాయి.

విస్తృత ఏర్పాట్లు

వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగే 18 ప్రాంతాల్లో నగర పాలక సంస్థ ఏర్పాట్లు చేసింది. బతుకమ్మలు ఆడే చోట్లకు వెళ్లే రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసింది. రంగసముద్రం, చిన్నవడ్డెపల్లి చెరువు, పోతననగర్, పద్మాక్షి గుండం చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లుచేసింది. రంగు రంగుల విద్యుత్ దీపాలను అమర్చింది. పరిసరాలను పరిశుభ్రం చేసింది. చెరువుల వద్ద బతుకమ్మల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను నియమించారు. చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించారు. అన్నిచోట్ల బతుకమ్మలను పట్టుకున్న తల్లీకూతుళ్ల విగ్రహాలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో అస్వస్థతకు గురైన మహిళలకు తక్షణం వైద్యసహాయం అందచేయడానికి వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. అంబులెన్స్‌లను, అలాగే అగ్నిమాపక శకటాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. బతుకమ్మలతో తరలివచ్చే మహిళలకు స్వాగతం పలకడానికి ప్రధాన కూడళ్లలో వేదికలను ఏర్పాటు చేస్తున్నారు. తప్పిన పిల్లల గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడానికి మైకులను ఏర్పాటు చేస్తున్నారు.

సమీక్షలు

సద్దుల బతుకమ్మతో పాటు విజయదశమి రోజున రావణ వధ వద్ద జరిగే చోట్ల అన్ని ఏర్పాట్లు చేయాలని వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. వారం కిందటే వరంగల్ నగర పాలక సంస్థ, నీటిపారుదల శాఖ, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఏర్పాట్లను సమీక్షించారు. కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మేయర్ గుండు సుధారాణి నిమజ్జన స్థలాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కూడా పద్మాక్షిగుండం చెరువును సందర్శించి బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు.

తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ

వరంగల్ కల్చరల్: బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్థిత్వానికి సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు, ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగకు తెలంగాణ సంస్కృతిలో విశిష్ట స్థానం ఉందని అన్నారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు యావత్ తెలంగాణ పూల వనాన్ని తలపించేలా బతుకమ్మలతో కొత్త కళను సంతరించుకుందని, అమ్మవారి ఆశీస్సులతో వేడుకలను జరుపుకోవడం బతుకమ్మ పండుగ పరమార్థమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటేలా బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా నిర్వహిస్తుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

'దేవాదుల' ద్వారా రెండు పంటలకు సాగునీరు అందిస్తాం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి


ధర్మసాగర్ రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్, అక్టోబరు 9: దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును రాబోయే రెండేళ్లలో పూర్తిచేసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు రెండు పంటలకు సాగునీరు అందిస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని మత్స్యశాఖ ఆధ్వర్యంలో రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చేప పిల్లలను విడుదల చేసిన అనంతరం కడియం మాట్లాడారు. నక్కల తూము నిర్మాణం పూర్తయినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల సరైన లెవల్ మెయింటెన్ చేయకపోవడం వల్ల కింద ఉన్న పంట పొలాలకు సాగునీరు అందించలేకపోతున్నామన్నారు. ఏది ఏమైనా నక్కల తూమును బాగు చేయించి ధర్మసాగర్ రైతుల పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. రిజర్వాయర్ చుట్టూ ఉన్న గుట్టలను, పచ్చదనాన్ని దృష్టిలో పెట్టుకొని ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన చేశామన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ కట్ట సుందరీకరణతో పాటు దేవునూర్ గుట్టలకు సంబంధించి ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలనే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ గేట్ల నుంచి చేప పిల్లలు బయటికి పోయి మత్స్యకారులకు నష్టం జరుగుతుందని సంఘం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే స్పందించి చేప పిల్లలు రిజర్వాయర్ నుంచి బయటికి పోకుండా ఉండేందుకు ఐరన్ వలలు, జాలీలు పెడితే చేపలు బయటికి పోవని, ఇందు కోసం మత్స్య శాఖ, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కలిసి ఎస్టిమేషన్ వేయిస్తే నిధులు మంజూరి చేస్తామని ఆయన తెలిపారు. రిజర్వాయర్‌లో ఉన్న చెట్లను, పిచ్చి మొక్కలను తొలగిస్తే రిజర్వాయర్ ఎంతో ఆకర్షనీయంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం డబ్బులు చెల్లించి ముదిరాజ్ కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించిందని, ప్రమాదవశాత్తు మత్స్యకారులు చనిపోతే రూ.ఐదు లక్షల బీమా చెల్లిస్తుందన్నారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధి దారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్, సంఘం అధ్యక్షుడు సుధాకర్, మాజీ సర్పంచ్‌లు పెసరు రమేష్, నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాజు, వనమాల, డైరెక్టర్ లెనిన్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

దసరా వేళ 'బాంటియా'లో బంపర్ ఆఫర్లు

హనుమకొండ, అక్టోబర్ 9 (ఆంధ్రజ్యోతి) : అత్యుత్తమ డిజైన్లతో, వినియోగదారులకు అందుబాటులో తమ బాంటియా ఫర్నిచర్ రిటేలర్ విశ్వసనీయతతో దేశంలోనే అతిపెద్ద ఫర్నీచర్ సంస్థగా దూసుకుపోతోందని ఆ సంస్థ యాజమాన్యం బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 68 సంవత్సరాలుగా ఫర్నీచర్ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల్లో 20కిపైగా బ్రాంచులతో ప్రజల నమ్మకాన్ని చూరగొన్నదని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తమ సంస్థ బంపర్ ఆఫర్లను ప్రకటించిందని, రూ.99,999వరకుఫర్నీచర్ కొనుగోలుపై హోండా ఆక్టివా (6జి), రూ. 40వేల విలువైన కొనుగోళ్లపై ఉచిత ఎలక్ట్రానిక్ స్కూటర్‌ను ఉచితంగా అందిస్తోందని, ఇలాంటి ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు, జీరో డౌన్‌పేమెంట్ సౌకర్యాలున్నాయన్నారు. తమ సంస్థలో సంప్రదాయ డిజైన్లలో కార్వింగ్ సోఫా సెట్లు, డైనింగ్ టేబుల్, దిండ్లతో కూడి బెడ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా అశోక్‌రావు



వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 9: పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పొనుగోటి అశోక్‌రావు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన పీఆర్‌టీయూ 35వ కౌన్సిల్ సమావేశాల్లో పర్వతగిరి మండలం సీఎం తండా ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న అశోక్‌రావును ఐదోసారి అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అశోక్‌రావు ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిగం దామోదర్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా ఎన్పీడీసీఎల్‌లో బదిలీలు

- అసోసియేషన్ నాయకుల సూచించిన వారికి పోస్టింగ్‌లు
- చాలామంది ఉద్యోగులకు నష్టం జరిగినట్లుగా కంపెనీలో చర్చ
- డిప్యూటీ సీఎం, ఎనర్జీ సెక్రెటరీకి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు

హనుమకొండ టౌన్, అక్టోబరు 9 : బదిలీల కోసం రూపొందించిన మార్గదర్శకాలను తుంగలో తొక్కి ఎన్పీడీసీఎల్‌లో బదిలీల జాబితా సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది. పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఆన్‌లైన్ ఆప్షన్‌ను సైతం పక్కకు పెట్టి అసోసియేషన్ నాయకులు ఎవరికి నచ్చిన పోస్టులను వారు పంచుకున్నట్లుగా ఎన్పీడీసీఎల్‌లో చర్చ జరుగుతోంది. ఎన్పీడీసీఎల్‌లో సాధారణ బదిలీలు మూడేళ్లకోసారి జరగాల్సి ఉండగా, ఈ దఫా గైడ్‌లైన్స్‌లో అసోసియేషన్ నాయకులు వారి స్వార్థాల కోసం రెండేళ్లకు కుదించి బదిలీ అయి యేడాది కూడా పూర్తికాని వారిని అక్కడి నుంచి బదిలీ చేసి వారి స్థానంలో అసోసియేషన్ నాయకులకు అనుకూలమైన వ్యక్తులకు పోస్టింగ్ ఇప్పించుకున్నట్లు తెలుస్తోంది. అర్బన్‌లో పనిచేసిన వారిని రూరల్‌కు, రూరల్‌లో పనిచేస్తున్న వారిని అర్బన్‌కు బదిలీ చేయాలనేది మార్గదర్శకాల్లో రూపొందించినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా బదిలీ ప్రక్రియ జరిపినట్లుగా విశ్వసనీయమైన సమాచారం. ఎప్పటిలాగే ఇప్పుడు కూడా ట్రేడ్ యూనియన్స్‌తో పాటు ఇతర అసోసియేషన్ నాయకులు తమ పంథాను నెగ్గించుకొని తమకు అనుకూలమైన వారికి పోస్టింగ్‌లు ఇప్పించుకున్నారనే చర్చ ఎన్పీడీసీఎల్‌లో జోరుగా సాగుతోంది. ఈ నెల 7న ఉద్యోగుల బదిలీల జాబితాను విడుదల చేయాల్సి ఉండగా, నిలిపివేయడంతో రెండు రోజుల నుంచి జాబితాలో మార్పులు చేర్పులు చేస్తూ కొంతమంది నాయకులు జేబులు నింపుకుంటున్నట్లుగా సమాచారం. కాగా, అసోసియేషన్ నాయకుల ఒత్తిడితో సీఎండీ సైతం ఏమితోచని స్థితిలోకి వెళ్లిపోయినట్లుగా ఉద్యోగులు చర్చించుకోవడం గమనార్హం. బదిలీల విషయంలో అసోసియేషన్ నాయకులతో సీఎండీ ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశంలో తమ మాటలను గెలిపించుకొని ఒప్పించుకున్నట్లుగా కొంత మంది ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అయితే బదిలీల విషయంలో జరుగుతున్న అవకతవకలపై తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు 11అంశాలను లేవనెత్తుతూ డిప్యూటీ సీఎం, ఎనర్జీ సెక్రెటరీకి ఫిర్యాదు చేశారు.

హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురికి ఐదేళ్ల జైలు

వరంగల్ లీగల్, అక్టోబరు 9: సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన అల్లుడిని బంధించి హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురిపై నేరం రుజువైనందున ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ హనుమకొండ జిల్లా మొదటి అదనపు అసిస్టెంట్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి జె. ఉపేందర్‌రావు బుధవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే మారో ఆరునెలలు జైలు శిక్ష అనుభించాలని తీర్పులో పేర్కొన్నారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. పరకాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పంచగిరి భాస్కర్ 2020 జనవరి 14న సంక్రాంతి పండుగ సందర్భంగా విధులు ముగించుకొని అత్తవారింటికి చేరుకున్నాడు. తన నాన్న సంపాదించిన ఇల్లును భార్య నాగజ్యోతి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని ఇంటికి వెళ్లిన భాస్కర్‌పై ఒత్తిడి చేశారు. అయితే అంతకుముందు తన పేరు మీద ఉన్న ఇల్లును రిజిస్ట్రేషన్ చేశానని అని భాస్కర్ చెప్పడంతో భార్య నాగజ్యోతి, అత్త తూల ప్రమీల, బావమరిది తూల భిక్షపతి బాధితుడి వద్ద ఉన్న నగదు రూ.10వేలు లాక్కుని ఇంట్లోకి తీసుకెళ్లి ఇంటి తలుపులు పెట్టి, నోట్లో బట్టలు కుక్కారు. రిజిస్ట్రేషన్ చేయకుంటే చంపివేస్తామని బెదిరించి అప్పాల మూకుడులోని వేడి నూనె తలమీద పోసి చంపడానికి ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న అన్న పంచగిరి శ్రీనివాస్ పోలీసులకు ముగ్గురిపై ఫిర్యాదు చేశాడు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణలో నేరం రుజువైనందున బాధితుడి భార్య, అత్త, బావమరిది ఐదేళ్లజైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. హెడ్‌కానిస్టేబుల్ ఎం.సుధాకర్ సాక్షులను ప్రవేశపెట్టగా లైజన్ అధికారిగా కె.పరమేశ్వరి వ్యవహరించారు. పరకాల సీఐ వి.క్రాంతికుమార్, ఎస్సై కె.శ్రీకాంత్ కేసు దర్యాప్తు చేశారు. అదనపు పీపీ వనజ కేసు వాదించారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణరావు

కీర్తి మెడికల్ షాపు 24వ శాఖ ప్రారంభం

వరంగల్ మెడికల్, అక్టోబరు హనుమకొండలో 9: కీర్తి మెడికల్ షాపు 24వ శాఖను బుధవారం ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ లాంఛనంగా ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే 23 శాఖలు ప్రారంభించిన కీర్తి మెడికల్స్, తాజాగా హనుమకొండలో సైతం శాఖను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ లోకిరెడ్డి తిరుపతిరెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. విశేషమైన అనుభవం, అన్ని అర్హతలున్న వ్యక్తులతో కీర్తి మెడికల్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు 70 మంది సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు, డాక్టర్ అనిల్, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి మాతగా భద్రకాళి

- ఏడోరోజుకు శరన్నవరాత్రి వేడుకల్లో ప్రత్యేక రథంలో ఊరేగింపు
- దర్శించుకున్న వేలాది మంది భక్తులు

వరంగల్ కల్చరల్, అక్టోబరు 9: ప్రసిద్ధి గాంచిన వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వేడుకగా సాగుతున్నా యి. ఏడోరోజైన బుధవారం మూల నక్షత్రం సంద ర్భంగా భద్రకాళి అమ్మవారు సరస్వతి మాతగా దర్శ నమిచ్చారు. తొలుత అర్చకులు భద్రకాళి అమ్మవారిని సరస్వతిమాతగా అలంకరించి పూజలు నిర్వహించా రు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక రథంలో ఊరే గించారు. మూల నక్షత్రం రోజున సరస్వతి అలంకర ణలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్య లో తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలా డింది. భద్రకాళి అమ్మవారిని దర్శించుకుంటే జీవితం రథంలా ముందుకు సాగుతుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికి భద్రకాళి సేవా సమితి ఐత గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి వేలాది మందికి అన్నదానం చేశారు. ఆలయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఈవో శేషుభారతి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు అద్దంకి విజయ్‌కుమార్, కూచన హరినాథ్, శ్యాంసుందర్, అశోక్, అర్చకులు, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు భద్రకాళి అమ్మవారి జన్మదినోత్సవం


మహాష్టమి సద్దుల బతుకమ్మ రోజున ఆదిపరాశక్తి కోటి యోగిగణము లతో దుర్గాష్టమి రోజున భద్రకాళి అమ్మవారు జన్మించారని పురాణాలు చెబుతున్నాయి. అందుకే సద్దులు చేసి బతుకమ్మ వేడుకను నిర్వహించి అమ్మవారి జన్మదినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

వ్యవసాయ బావి వద్ద మోటర్ ఆన్‌చేస్తుండగా ఘటన


సంపంగి ఐలయ్య (ఫైల్)

గూడూరు, అక్టోబరు 9 : విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొల్లెపల్లి శివారు వడ్డెరగూడెంలో బుధవారం రాత్రిచోటు చేసుకుంది. కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. వడ్డెరగూడెంకు చెందిన సంపంగి ఐలయ్య (55)కు 1.20 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో వరి పంటను సాగు చేశాడు. పొలానికి నీరందించేందుకు ఐలయ్య వ్యవసాయబావి వద్దకు వెళ్లి మోటార్ స్టార్టర్‌ను ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని గమనించిన ఐలయ్య పక్క పొలం రైతులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న కుటుంబసభ్యులుగా విగతజీవిగా పడివున్న ఐలయ్యను చూసి బోరున విలపించారు. మృతుడికి భార్య నర్సమ్మ, కుమారుడు సంపత్, కుమార్తెలు కేతమ్మ, హైమ ఉన్నారు. భార్య నరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సర్వం సన్నద్ధం

- నేడు 'సద్దుల' సంబురం
- వేడుకకు సిద్ధమవుతున్న చెరువులు, కుంటలు
- జోరుగా పూల విక్రయాలు
- బతుకమ్మ ఘాట్ల వద్ద విద్యుద్దీపాల ఏర్పాటు



ములుగులో పూల దుకాణం



తోపుకుంట బతుకమ్మ ఘాట్‌కు రంగులు అద్దుతున్న కార్మికులు

ములుగు, అక్టోబరు 9: సద్దుల బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధమైంది. చెరువులు, కుంటలు గౌరమ్మ రాక కోసం ఎదురుచూస్తున్నాయి. బతుకమ్మ ఘాట్లు, మైదానాలు ఆడబిడ్డల సందడి కోసం వేచి చూస్తున్నాయి. బతుకమ్మలను పోటీపడి పేర్చేందుకు తీరొక్క పూల సేకరణ జోరందుకుంది. ఇప్పుడు ఏ పల్లె చూసినా బతుకమ్మ సందడి నెలకొంది. ఆడబిడ్డలు తల్లిగారింటికి పయనం కాగా ప్రతి ఇంటా పండగ ఉత్సాహం పరవళ్లు తొక్కుతోంది. గురువారం రాత్రి ఊరూరా గౌరమ్మ పూజలు, బతుకమ్మ సంబరాలు, ఉయ్యాల పాటలు, కోలాట నృత్యాలతో కళకళలాడనున్నాయి.

పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

జిల్లావ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకల కోసం గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. చెరువులు, కుంటలు, బతుకమ్మ ఘాట్‌ల వద్ద ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. మైదానాన్ని చదును చేయడంతోపాటు తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. బతుకమ్మ బొమ్మలకు రంగులు అద్దారు. జిల్లాకేంద్రంలోని తోపుకుంట వద్ద సద్దుల ఉత్సవం వైభవంగా జరగనుంది. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా సినిమా సెట్‌ను తలపించేలా భారీ స్వాగత తోరణాన్ని నిర్మించారు. కుంట కట్టపొడవునా ఫ్లడ్, సీరీస్ లైట్లను ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఘాట్‌కు రంగులు అద్దారు. బతుకమ్మలను సురక్షితంగా నిమజ్జనం చేసే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో రాజకీయ పక్షాల నాయకులు, యువజన కమిటీలు పోటీపడీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్రదేశాలలో పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు.



ములుగు తోపుకుంట వద్ద స్వాగత తోరణం

పూల అమ్మకాలతో సందడి

బతుకమ్మ పువ్వుల అమ్మకాలతో జిల్లా, మండల కేంద్రాలలో సందడి నెలకొంది. రైతులు, చిరువ్యాపా రులు గునుగు, బంతి, చేమంతి, సీతజడ, తంగేడు తదితర తీరొక్క పువ్వులను తెచ్చి విక్రయానికి పెట్టారు. వీటిని కొనుగోలు చేసేందుకు జనం ఆసక్తి చూపారు. బంతి పూలు కిలో రూ.80 నుంచి రూ.100, గునుగు పూలు 10కట్టలకు రూ.100కు ధర పలికాయి. మిగతా పూల ధరలు కూడా ఎక్కువగానే ఉండటంతో ఏడాదికోసారి జరుపుకునే పండగ కోసం జనం ఖర్చుకు వెనుకాడలేదు. ములుగు, జంగాలపల్లి అంగడిలో గతానికి భిన్నంగా పదుల సంఖ్యలో వ్యాపారులు పూల విక్రయాలు జరపడం విశేషం.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

జిల్లాకేంద్రం సమీపంలోని తోపుకుంట వద్ద సద్దుల బతుకమ్మ కోసం చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ టీఎస్.దివాకర బుధవారం రాత్రి పరిశీలించారు. లైటింగ్, పారిశుధ్యం, ఘాట్ వద్ద రక్షణ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుకునే సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఎంపీవో రహీమొద్దీన్, పంచాయతీ కార్యదర్శి రఘు పాల్గొన్నారు.



తోపుకుంట వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర, అధికారులు

నియామక పత్రాలు అందుకున్న డీఎస్సీ విజేతలు

ములుగు, అక్టోబరు 9: డీఎస్సీలో విజేతలుగా నిలిచిన జిల్లాకు చెందిన యువతీ యువకులు బుధవారం నియామక పత్రాలు అందుకున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమానికి తరలివెళ్లిన 178 మందికి జిల్లా విద్యాశాఖ అధికారులు పత్రాలను అందజేశారు. 2012 నుంచి ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తూ ఎట్టకేలకు ఎస్‌జీటీగా ఎంపికైన ములుగు మండలం మదనపల్లికి చెందిన బల్గూరి అశోక్, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్‌గా జిల్లా ప్రథమ ర్యాంకు సాధించిన ములుగు మండలం మల్లంపల్లికి చెందిన కానుగంటి సతీష్, తదితరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడికి జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న గాంగునాయక్

గోవిందరావుపేట, అక్టోబరు 9: మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూల్(బాలుర)లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు పాడియా గాంగునాయక్ బహుజన సాహిత్య అకాడమి నుంచి నేషనల్ అవార్డు అందుకున్నారు. ఈనెల 6న తిరుపతిలో నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డాక్టర్ రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, డాక్టర్ సుబ్రహ్మణ్యన్, తదితరుల చేతులమీదుగా గాంగునాయక్ నేషనల్ అవార్డు అందుకున్నారు.

సింగరేణి స్క్రాప్ పట్టివేత

కాకతీయఖని, అక్టోబరు 9: సింగరేణికి సంబంధించిన స్క్రాప్‌ను బుధవారం సెక్యూరిటీ అధికారులు పట్టుకున్నారు. ఏరియా సెక్యూరిటీ అధికారి రవి తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణికి సంస్థకు సంబంధించిన స్క్రాప్‌ను పాత ఇనుప సామాను దుకాణదారురులు ఓ వాహనంలో తీసుకెళ్తున్నట్టు సెక్యూరిటీ అధికారులకు సమాచారం అందింది. దీంతో గార్డులను రంగంలోకి దింపి వాహనాన్ని పట్టుకున్నారు. సెక్యూరిటీ కార్యాలయానికి తీసుకొచ్చి తనిఖీ చేయగా అందులో కాపర్ వైర్ దొరికిందని సెక్యూరిటీ అధికారులు తెలిపారు. దీంతో వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

క్యాంటీన్ కొనసాగించాలని నిరసన



నిరసన తెలుపుతున్న క్యాంటీన్ నిర్వాహకుడు

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 9: జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లో నిర్వహిస్తున్న క్యాంటీన్‌ను తనకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి పట్టణానికి చెందిన కప్పల రాజేష్ ఆస్పత్రి ఎదుట బుధవారం నిరసనకు దిగాడు. అతడు తెలిపిన వివరాల ప్రకారం.. కొవిడ్ సమయంలో కరోనా రోగులకు భోజన సౌకార్యం అందించినందుకు ఆస్పత్రి డైట్ కాంట్రాక్ట్‌ను తనకే ఇస్తామని అప్పటి కలెక్టర్, ఆస్పత్రి అధికారులు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్నాళ్లుగా ఆస్పత్రిలోనే నిర్వహిస్తున్న క్యాంటీన్‌ను ఖాళీ చేయాలని మునిసిపాలిటీ కమిషనర్, ఆస్పత్రి సూపరిటెండెంట్ నోటీసులు ఇచ్చారు. రూ. 15లక్షలు వెచ్చించి సామాను కొనుగోలు చేసి క్యాంటీన్ నిర్వహిస్తున్నానని, అధికారులు ఇప్పుడు ఖాళీ చేయిస్తే తమ కుటుంబం రోడ్డున పడుతుందనిరా రాజేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి క్యాంటీన్‌ను కొనసాగించాలన్నారు.

వీవోఏలకు చీరల పంపిణీ

చిట్యాల, అక్టోబరు 9: చిట్యాల యూనియన్ బ్యాంక్ పరిధిలోని గ్రామైక్య సంఘాల వీవోఏలకు సద్దుల బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా బుధవారం చీరలను పంపిణీ చేశారు. బ్యాంక్ మేనేజర్ అంకి త్‌వర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎం మంజూల, ఆర్డీవో అనిఖిత్, జగదీశ్, సీసీలు లలిత, రమణాదేవి, వీవోఏలు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుకుందాం : ఆర్ఎస్ఎస్



చిట్యాలలో పద సంచలనంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

చిట్యాల, అక్టోబరు 9: ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలని ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంగ్‌చాలక్ చిలకమారి సంజీవ్ అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం, విజయ దశమి పురస్కరించుకుని మండల కేంద్రంలో ఖండ పద సంచలనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దేశ భక్తి గీతాలతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో కవాతు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంజీవ్ మాట్లాడుతూ సేవాభావం, ఐకమత్యాన్ని పెంపొందించేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందని అనానరు. ఈకార్యక్రమంలో బుర్ర సదయ్య, లక్ష్మారెడ్డి, చంద్రారెడ్డి, నాగపూరి రాజమౌళి, బుర్ర వెంకటేశ్, వేల్పుల రాజ్‌కుమార్, శ్రీరాం రఘుపతి, వెంకటేశ్, సాయికిరణ్, మధుకర్, సురేష్, శ్రీనివాస్, భద్రయ్య, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరభ్యాసం



కాళేశ్వరంలో సామూహిక అక్షరభ్యాసం నిర్వహిస్తున్న అర్చకులు

మహదేవపూర్, అక్టోబరు 9 : శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఉదయం 9.30 నుంచి ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూల నక్షత్రం సందర్భంగా శ్రీ మహా సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, చిన్న పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో చిన్న పిల్లలకు పలకలు, బలపాలు, పెన్నులు, కాపీలు, వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మెంగాని మాధవి, మాజీ ధర్మకర్తలు అశోక్ కామిడి, రాంరెడ్డి, అడప సమ్మయ్య, కాళేశ్వరం గ్రామస్థులు, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 9: గీతకార్మికులు కాటమయ్య రక్షణ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ పాలకుర్తి లింగాగౌడ్‌లు అన్నారు. జిల్లాకేంద్రంలోని బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని రెండోవిడతలో భాగంగా 100 మంది గీతకార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని గీతకార్మికులు వినియోగించుకోవాలన్నారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ అనే తేడాలేకుండా ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ కిట్టు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గీతకార్మికులు దొమ్మటి సదయ్య, పులి రమేష్, కోటగిరి సురేందర్, కృష్ణ, సత్యం, రాజమొగిలి, రఘు, రంగు రాజు, జగదీశ్వర్, దుర్గాప్రసాద్, గట్టు శంకర్, కారుపోతుల సత్యం, మూల రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 9: ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ బుధవారం సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ పనులను నాణ్యతతో త్వరితగతిన చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కుక్కల నాగరాజు, రాజన్న, కక్కెర్ల అశోక్, మహేందర్, రాకేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

మంగపేట, అక్టోబరు 9: మండలంలోని మల్లూరులో బూర్గంపహాడ్-ఏటూరునాగారం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం బుధవారం సాయంత్రం జరిగింది. ద్విచక్రవాహనం నడుపుతున్న యువకుడు ఇసుక లారీని తప్పించబోయి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తూరు మొట్లగూడెం గ్రామానికి చెందిన పొదెం హరికృష్ణ దసరా పండుగ కోసం తన అత్తగారి ఊరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దుగినేపల్లికి ద్విచక్రవాహనంపై బయల్దేరాడు. బూర్గంపహాడ్- ఏటూరునాగారం మెయిన్ రోడ్డు వద్ద ఇసుక లారీ అతివేగంగా వస్తుండగా దానిని తప్పించబోయాడు. దీంతో బైక్ అదుపు తప్పి రోడ్డు విద్యుత్ స్తంభానికి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన హరికృష్ణను ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు ములుగు ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేశారు.

కాళేశ్వరం దేవస్థానం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

అధికారులతో కలెక్టర్ రాహుల్‌శర్మ



మాట్లాడుతున్న కలెక్టర్

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 9: కాళేశ్వరం ముక్తేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. కలెక్టరేట్‌లో కాళేశ్వరం ఆలయ అభివృద్ధిపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు కాళేశ్వరక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు చేసిన సలహాలు, సూచనల మేరకు నివేదికలను త్వరితగతికన సిద్ధం చేయాలన్నారు. గోదావరిలో భక్తులు వ్యర్థాలు వేయకుండా చెత్తడబ్బాలు ఏర్పాటు చేయాలన్నారు. వాహనదారుల నుంచి వచ్చే టోల్ వసూలు ద్వారా వచ్చే ఆదాయంతో పారిశుధ్య పనులకు ప్రతిపాదనలు అందించాలన్నారు. పిండ ప్రదానాలు భద్రర్చుకునేందుకు ప్రత్యేక లాకర్లను ఏర్పాటుచేయాలన్నారు. దేవా లయ పరిసరాల్లో శివనామం మార్మోగేలా ఏర్పాటుచేయాలన్నారు. దేవాలయ పరిసరాల్లో మద్యం, మాంసాహారం నిషేధమనే విషయం భక్తులకు తెలియజేసేలా హోర్డింగ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. 100 గదుల సత్రం పనులను జనవరిలోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ దిక్సూచి కాన్షీరాం

డీఎస్‌పీ జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 9: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీలకు రాజ్యాధికార రుచి చూపించిన రాజకీయ దిక్సూచి మాన్యవర్ కాన్షీరాం అని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్ అన్నారు. బుధవారం ములుగులో పార్టీ జిల్లా నాయకుడు కరుణాకర్ ఆధ్వర్యంలో కాన్షీరాం 18వ వర్ధంతి కార్యక్రమం జరగ్గా తరుణ్ మహారాజ్‌తోపాటు ప్రజాసంఘాల జిల్లా నాయకుడు ముంజాల భిక్షపతిగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాన్షీరాం బీసీ,ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులందరిని ఏకంచేసి ధర్మ సమాజ్‌పార్టీని ఏర్పాటుచేసి అధికారంలోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని డాక్టర్ విశారదన్ మహారాజ్ తెలంగాణలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలకు భారత రాజ్యాంగం గురించి చైతన్యపరుస్తూ 10వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోక్షజ్ఞ, యుగేందర్, అన్వేష్, కళాకారుల సంఘం అధ్యక్షుడు సామ్యేల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో..

వెంకటాపురం(నూగూరు) : మండల కేంద్రంలో బుధవారం బహుజన సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం 18వ వర్ధంతి కార్యక్రమం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా కాన్షీరాం చిత్రపటానికిమాదిగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు యాసం రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాన్షీరాం ఆశయాలను సాధించేవరకు బహుజనులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు కొడారి వినాయకరావు, చెన్నం గోపి, వంకాయల వెంకటేశ్వర్లు, గౌతమ్, తిప్పనపల్లి రాంబాబు, సాగర్, చెన్నం నరేష్, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 9: ములుగు మండలంలోని జాకారం పల్లె దవాఖానలో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్థులకు హెచ్‌ఐవీ,ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ తప్పెట్ల కిషన్, ములుగు ఏరియా ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ జె.కుమార్‌సింగ్‌లు హెచ్‌ఐవీ,ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ,ఎయిడ్స్ నాలుగు మార్గాల ద్వారా వస్తుందని అన్నారు.

ఇందులో సురక్షితం కాని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, ఇంజక్షన్లు, పరీక్షించని రక్తమార్పిడి, హెచ్‌ఐవీ తల్లి నుంచి పుట్టబోయే బిడ్డకి వస్తుందని అన్నారు. హెచ్‌ఐవీ బారినపడిన వారిని ప్రేమతో ఆదరించాలే తప్ప వివక్షత చూపవద్దని కోరారు. అనంతరం పలువురు గ్రామస్థులకు హెచ్‌ఐవీ పరీక్షలు చేశారు. అనంతరం హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం టి.సుజాత, ఆశా కార్యకర్తలు మల్లికాంబ, కవిత, నసీమా, దితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 9: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్, పోలీస్ అధికారులు బుధవారం గుడుంబా స్థావరాలపై సంయుక్త దాడులు నిర్వహించారు. 2,320 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. 124 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. 13 కేసులు నమోదు చేసి 18 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో భూపాలపల్లి, చిట్యాల సీఐలు నరేష్‌కుమార్, మల్లేష్, ఎక్సైజ్ సీఐ రమ్యారెడ్డి, ఎస్సై సుధాకర్, ఎస్సై షేక్ రబ్బాని, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

- గణపురం: మండలంలోని బస్వరాజుపల్లిలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీసు అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు. 10లీటర్ల గుడుంబా, 500 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై అశోక్ , ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ తెలిపారు. గుడుంబా తయారు చేస్తున్న బానోతు లక్ష్మి, గుగులోతు వసంతపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.
- టేకుమట్ల : మండలంలోని వెలిశాల గ్రామంలో పోలీసులు 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. వెలిశాల గ్రామంలో అకస్మికంగా గుడుంబా దాడులు నిర్వహించగా అందే నర్సమ్మ, అచ్చె లక్ష్మి ఇంట్లో గుడుంబా పట్టుబడింది. దీంతో ఇరువురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఇసుక క్వారీ కేటాయింపుపై గ్రామ సభ

మంగపేట, అక్టోబరు, 9: పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధి మామిడిగూడెం ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఆవరణలో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ప్రతిపాదిత మల్లూరు- 2 ఇసుక క్వారీ కేటాయింపుపై అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. సుమారు 2 వేల మంది గిరిజన, గిరిజనేతర ప్రజలు హాజరయ్యారు. ఇసుక క్వారీ కేటాయిస్తే జరిగే లాభ, నష్టాల గురించి అభిప్రాయాలను వెల్లడించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను తీసుకొని కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే కో-ఆర్డినేషన్ సమావేశంలో చర్చించి ఇసుక క్వారీ అనుమతిపై నిర్ణయానికి వస్తామన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఈపీసీడీ అధికారి సునీత మాట్లాడుతూ మల్లూరు, మామిడిగూడెం ప్రజలు మల్లూరు- 2, ఇసుక క్వారీ కావాలని 2023 జూన్ 7న దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 2023 జూలై 28న ప్రభుత్వం ఇసుక క్వారీని మంజూరు చేసిందన్నారు.

ఈ క్వారీ కోసం ప్రజల అభిప్రాయ సేకరణ కోసం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాల అనుమానాలను టీఎస్ఎండీసీ పీవో శ్రీకాంత్ నివృత్తి చేశారు. ఈ గ్రామసభకు మైనింగ్ ఈడీ జయరాజ్, ఎంపీడీవో భద్రు, మంగపేట ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఎంపీవో కిషోర్, ఆర్ఐ శ్రీనివాస్‌తో పాటు పెసా కమిటీ సభ్యులు, మంగపేట ఎస్సై సూరి తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ

ఏటూరునాగారం, అక్టోబరు 9: యుమినిటీ ఆర్గనైజేషన్ పీపుల్ వరరీవేర్(హెచ్‌వోపీఈ) ఆధ్వర్యంలో హోప్ ప్రీమియర్ లీగ్ ములుగు జిల్లా స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో జరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వివిధ మండలాల నుంచి మొత్తం 38 జట్లు ఈ క్రీడాల్లో పాల్గొంటున్నాయి. బుధవారం ములుగు జిల్లా పోలీస్ టీం, ములుగు క్రికెట్ అసోసియేషన్ టీంతో చారిటీ మ్యాచ్ నిర్వహించారు. ఇందులో ములుగు జిల్లా పోలీస్ టీం విజయం సాధించారు. మ్యుఖఅతిథిగా ఎస్పీ శబరీశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓటమిపాలైన క్రీడాకారులు నిరుత్సాహం చెందొద్దన్నారు. యువత చదవుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. క్రమ శిక్షణతో విద్యాభ్యాసం చేస్తూనే క్రీడల్లో రాణించాలని సూచించారు. డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం అని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్ధాం అని డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాని ఎస్పీ అన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యపానం వ్యసనాలతో జీవితాలు నాశనం అవుతాయన్నారు. ఎవరికైనా డ్రగ్స్, గంజాయి సమచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. సమాచారం అందించిన వారికి నగదుతో పాటు బహుమతి అందించడం జరిగుతుందన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ములుగు డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో కళాశాల విద్యార్థులు ముందు ఉండాలని, ప్రజలను, యువకులను చైతన్యం చేయాలని వివరించారు. అనంతరం మాదకద్రవ్యాలు నిర్మూలన పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు. అనంతరం ముగ్గురు వికలాంగులకు ఎస్పీ వీల్ చైర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ధనసరి సూర్య, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్‌కె. తాజుద్దీన్, రెండోవ ఎస్సై రమేష్, హోప్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు ఎస్‌కె. రియాజ్, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు కప్‌ను అందజేస్తున్న ఎస్పీ శబరీశ్

కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ధర్నా

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 9: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డీఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్ట డాన్ని నిరసిస్తూ ములుగులో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్పీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నల్లజెం డాలతో జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు ఇరుగు పైడి, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు జస్టిస్ చంద్రచూడ్ ఎస్సీ వర్గీకరణ చేస్తూ తీర్పు ఇచ్చినా సీఎం రేవంత్‌రెడ్డి దానిని పట్టించుకోకుండా, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీక రణను అమలు చేయకుండా డీఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల మాదిగ, మాదిగ ఉపకులాల నిరుద్యోగులు అన్యాయానికి గురవుతారని అన్నారు. సీఎంకు మాదిగల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఎస్సీలలో ఉన్న 59కులాలకు సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడించిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా భారతదేశవ్యాప్తంగా ఉన్న 29రాష్ట్రాల్లో మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని మాట ఇచ్చి పక్కనబెట్టడం వెనుక మాదిగలపై ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థమవుతుందని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ టీఎస్.దివాకరకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్, జాతీయ నాయకుడు గుగ్గిళ్ల నరేంద్ర, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్, ఎంఈఎఫ్ జిల్లా సమన్వయకర్త నెమలి నర్సయ్య, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు వావిలాల స్వామి, మడిపెల్లి శ్యాంబాబు, పేరాల బలరాం, మరాఠి రవీందర్, కడప శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి
జయశంకర్ భూపాలపల్లి
గురువారం 10 అక్టోబరు 2024 7





కాళరాత్రి అలంకరణలో అమ్మవారు


కాళేశ్వరంలో కాళరాత్రి అవతారంలో సరస్వతి అమ్మవారు

మహదేవపూర్, అక్టోబరు 9 : మండలంలోని పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శుభానందాదేవి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. సరస్వతి అమ్మవారు ఏడో రోజు కాళరాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భజన, భజంత్రీలు, భక్తి పాటల నడుమ నిత్య పూజలు జరుగుతున్నాయి. బుధవారం ఏడోరోజు కావడంతో భక్తులు దూర ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చారు. గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. శుభానందాదేవికి ప్రత్యేక పూజలు చేశారు.

ఓఎస్డీ, డీఎస్పీ ప్రత్యేక పూజలు

కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని భూపాలపల్లి ఓఎస్డీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్‌రావు దంపతులు దర్శించుకున్నారు. వారికి అర్చకులు, వేద పండితులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామితోపాటు పోలీసు అధికారులు శ్రీ పార్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఓఎస్డీ, డీఎస్పీ దంపతులకు స్వామివారి శేష వస్త్రాలను ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ అందజేశారు.







సద్దుల సంబురం


భూపాలపల్లి అంబేద్కర్ క్రీడా మైదానంలో విద్యుద్దీపాల ఏర్పాట్లు

- బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధన్నద్ధం
- క్రీడా మైదానాల వద్ద ఏర్పాట్లు ముమ్మరం
- భూపాలపల్లి పట్టణ పరిధిలో 70 చోట్లా ఆడనున్న మహిళలు
- నిమ్మజనం చేసేందుకు నీళ్లు లేక తప్పని అవస్థలు!

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 9: సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధమైంది. జిల్లా వ్యాప్తంగా వేడుకల నిర్వహణకు అధికారులు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. భూపాలపల్లి మునిసిపాలిటీతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీల అధికారులు ఆటస్థలాల్లో బతుకమ్మ ఆట కోసం సిద్ధం చేస్తున్నారు. ఆయా ప్రదేశాల్లో విద్యుద్దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. భూపాలపల్లి పట్టణ పరిధి కృష్ణకాలనీలోని అంబేద్కర్ క్రీడా మైదానంతో పాటు సుభాష్‌కాలనీలోని మినీ క్రీడా మైదానంలో మహిళలు బతుకమ్మను ఆడనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా స్థలాలను అధికారులు చదును చేయడమే కాకుండా పిచ్చిమొక్కలను తొలగింపజేస్తున్నారు.

భూపాలపల్లిలో 70 మైదానాల గుర్తింపు

భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలో 30వార్డులు ఉన్నాయి. ఒక్కోవార్డులో రెండు నుంచి మూడు బతుకమ్మ ఆట స్థలాలను అధికారులు గుర్తించారు. మొత్తంగా పట్టణంలో 70 ఆటస్థలాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని అతిపెద్ద ఆటస్థలం కృష్ణకాలనీలోని అంబేద్కర్ క్రీడా మైదానం. ఇక్కడ భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

హాజరుకానున్న ఎమ్మెల్యే, అధికారులు

భూపాలపల్లిలో జరిగే బతుకమ్మ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో పాటు ఆయన సతీమణి పద్మ హాజరుకానున్నారు. అలాగే కలెక్టర్ రాహుల్‌శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్పీ కిరణ్‌ఖరే, ఇతర అధికారులు, మునిసిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

పూలకు మస్తు గిరాకీ

సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా పేర్చుకునేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో జోరుగా పూలను కొనుగోలు చేస్తున్నారు. ఇందుకు వందలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. చిరువ్యాపారులు పూల దుకాణాలు ఏర్పాటు చేయగా అవి కిటకిటలాడుతున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా కిక్కిరిసిపోయింది.

నిమజ్జనానికి నీళ్లు కరువు

బతుకమ్మలను ఆడుకున్న అనంతరం వాటిని చెరువులు, కుంటల్లో లేదా పారే నీళ్లలో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. భూపాలపల్లి పట్టణంలో అలాంటి వనరులు కరువయ్యాయి. పట్టణ పరిధిలోని ఖాసింపల్లి, వేశాలపల్లి, జంగేడు, పుల్లూరిరామయ్యపల్లిలలో మాత్రమే చెరువులు ఉన్నాయి. భూపాలపల్లిలో మాత్రం చెరువు గానీ, కుంటలు గానీ లేవు. సింగరేణి ఇక్కడ అడుగిడటంతో చెరువులు, కుంటలు మాయమయ్యాయి. గత సంవత్సరం వరకు ఉన్న ఎర్రచెరువు కూడా ఇప్పుడు లేదు. దీంతో బతుకమ్మలను వేయడానికి అసలు నీళ్లే లేకుండా పోయాయి. అయితే.. కృష్ణకాలనీ శివారులో ఒక చెరువు ఉంది. కానీ అక్కడికి మహిళలు వెళ్లలేని పరిస్థితి. ఆ చెరువు వరకు బాట ఉండదు. అక్కడ బతుకమ్మ ఆడేందుకు అధికారులు ఎలాంటి ఏర్పాట్లు కూడా చేయలేదు. అంతేకాకుండా ఆ చెరువు మిగతా కాలనీవాసులకు దూరంగా ఉండటం కూడా మరోకారణం. దీంతో బతుకమ్మలను నిమజ్జనం చేసే యోగం తమకు లేనట్టేనని పట్టణ మహిళలు అసంతృప్తికి లోనవుతున్నారు.


పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు


కిక్కిరిసిన భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తా


భూపాలపల్లి మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేయనున్నది ఈ తాత్కాలిక కుంటలోనే..


సుభాష్‌కాలనీలోని క్రీడా మైదానంలో ఏర్పాట్లు

తప్పుడు పత్రాలతో ఉద్యోగాలు!

- విచారణకు ఆదేశించిన గత కలెక్టర్
- కొనసాగుతున్న విజిలెన్స్ విచారణ
- సర్టిఫికెట్లన్నీ నకిలీవని తేల్చిన అధికారులు
- అయినా రెన్యూవల్ కాకుండానే విధులు
- స్త్రీశిశు సంక్షేమ శాఖలో చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

భూపాలపల్లి, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): అర్హత లేదు.. ఎలాంటి అనుభవం కూడా లేదు. అయినా వారికి ఉద్యోగం వచ్చింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నకిలీ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లతో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎనిమిది మంది కొలువు పొందారు. దర్జాగా డ్యూటీలు చేసుకుంటూ వేలల్లో జీతాలు పొందుతున్నారు. వీరిపై అనుమానంతో ఓ వ్యక్తి సమాచారం హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకోగా ఈ వ్యవహారం బయటకు వచ్చింది. ఇదంతా గత కలెక్టర్ భవేష్ మిశ్రా పనిచేసిన కాలంలో జరిగింది. దీనిపై ఆయన స్పందించి సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత అదంతా మరుగున పడింది. అక్రమంగా ఉద్యోగం పొందిన వారు అలాగే కొనసాగుతున్నారు. కాంట్రాక్ట్ కాలపరిమితి ముగిసినా ఇంకా వీరు కొనసాగుతుండటం విస్మయానికి గురిచేస్తోంది.

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎనిమిది మందిపై అప్పటి కలెక్టర్ భవేష్ మిశ్రాకు ఫిర్యాదు అందింది. దీనిపై అప్పట్లో జిల్లా సంక్షేమాధికారిగా పనిచేసిన నాగేశ్వర్‌రావు కలెక్టర్‌కు నివేదిక కూడా ఇచ్చారు. దీంతో సీరియస్‌గా స్పందించిన కలెక్టర్ భవేష్‌మిశ్రా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని అప్పటి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలోనే అదనపు కలెక్టర్, డీడబ్ల్యూవో రిటైరయ్యారు. జిల్లాకు కొత్త సంక్షేమాధికారి బాధ్యతలు చేపట్టారు. అయితే.. ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టు ఉద్యోగులపై ఓ వైపు శాఖాపరమైన విచారణతో పాటు విజిలెన్స్ ఇంక్వైరీ జరుగుతున్నా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి సర్వీసులను రెన్యూవల్ చేయాలని, పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఉన్నతాధికారి సిఫార్సు చేయడం అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ వ్యవహారంలో గత కలెక్టర్ ఆదేశాలు తెలిసే సిఫార్సు చేశారా.. లేక నిర్లక్ష్యంగా వ్యవహరించారా? అన్నది అంతు చిక్కడం లేదు.

రెన్యువల్ కాకుండానే విధులకు..

మహిళా స్త్రీశిశు సంక్షేమశాఖలో నకిలీ ధృవీకరణ పత్రాలు పెట్టి ఉద్యోగాలు పొందిన ఎనిమిది మందికి ఈ ఏడాది మార్చి నుంచి సెప్టెంబరు వరకు వివిధ తేదీల్లో కాంట్రాక్టు ఒప్పందం ముగిసింది. కాంట్రాక్టు ముగిసిన సిబ్బందికి, ప్రభుత్వానికి ఎలాంటి సంబంధాలు ఉండవని, కార్యాలయంలో సిబ్బంది విధులకు హాజరు కావద్దని ఒప్పంద మార్గదర్శకాలు చెబుతున్నాయి. అయినా ఈ ఉద్యోగులు జిల్లాలో అన్ని కార్యకలాపాల్లో అనధికారికంగా పాల్గొంటూ నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. మందలించాల్సిన అధికారులు సైతం అక్కున చేర్చుకోవడం విమర్శలకు తావిస్తోంది.

డీడబ్ల్యూవో తీరులో ఆంతర్యమేమిటో?

విజిలెన్స్, శాఖాపరమైన విచారణలు కొనసాగుతున్నా ప్రస్తుత నేపథ్యంలో నకిలీ పత్రాలు పెట్టి ఉద్యోగాలు పొందిన సిబ్బందిని కాంట్రాక్టు రెన్యువల్ చేయడానికి, జీతాలు ఇవ్వడానికి ప్రస్తుత డీడబ్ల్యూవో సిఫార్సు పంపినట్లు సమాచారం. గతంలో పని చేసిన అధికారులు వీరికి కాంట్రాక్టు రెన్యూవల్స్ నిలిపివేయగా తాజాగా బాధ్యతలు చేపట్టిన డీడబ్ల్యూవో మాత్రం వీరినే మళ్లీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు సైతం చెల్లించాలని ప్రస్తుత కలెక్టర్ రాహుల్ శర్మకు సిఫర్సు చేసినట్టు తెలిసింది.

కాంట్రాక్టు ముగిసిన సిబ్బందిని కార్యాలయానికి రావద్దని చెప్పాల్సిన అధికా రే విచారణలో మధ్యలోనే వారికి అనుకూలంగా ఫైలు ను పంపడం వెనుక మతలబు ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది.

ఆరా తీస్తున్న కలెక్టర్?

మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలో పని చేస్తున్న బాల రక్షా భవన్ చిట్టా కలెక్టర్ రాహుల్ శర్మ నోటీసులోకి వెళ్లినట్లు తెలిసింది. గతంలో ఈ శాఖలో జరిగిన తతంగాలన్నీ రహస్యంగా ఓ అధికారి ద్వారా ఆయన తెలుసుకున్నట్లు సమాచారం. నకిలీ పత్రాలు పొంది ఉద్యోగాలు సాధించడం, మళ్లీ రెన్యూవల్ కోసం వారు చేస్తున్న విశ్వప్రయత్నాల్ని కలెక్టర్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నట్లు తెలుస్తోంది. గడువు ముగిసినా రెన్యూవల్ ఎందుకు కాలేదు.. రిమార్కులు ఏమిటనే విషయాల్ని తెలుపాలంటూ డీడబ్ల్యూవోను ఆదేశించినట్లు సమాచారం.

భద్రాద్రి రాములోరిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్


శ్రీసీతారాముల ఆలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కుటుంబ సభ్యులు

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 9: భద్రాచలంలోని శ్రీసీతారాముల దేవాలయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం సందర్శించారు. సతీమణి పద్మతో పాటు ఇద్దరు కూతుళ్లు, అల్లుళ్లతో శ్రీసీతారాముల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అర్చకులు ఎమ్మెల్యే కుటుంబానికి ఘనంగా స్వాగతం పలికారు. అర్చన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 9: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ వెల్లడించారు. భూపాలపల్లి మండలంలోని కొంపల్లి క్రాస్ వద్ద ఎస్సై సుధాకర్ నేతృత్వంలో బుధవారం వాహనాలు తనిఖీ చేపట్టగా గణపురం మండలం చెల్పూరుకు చెందిన కొండపల్లి సురేష్ ట్రాలీతో అనుమానాస్పదంగా కనిపించాడని తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా 80 బ్యాగ్స్‌లో 35 క్వింటాళ్ల బియ్యం లభ్యమైందన్నారు. భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన ముంజాల రాకేష్‌తో కలిసి కొంతకాలంగా వివిధ గ్రామాల్లో తక్కువ ధరకు బియ్యాన్ని కొని మహారాష్ట్రకు తరలిస్తున్నట్టు అంగీకరించాడని తెలిపారు. దీంతో వారి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు సీఐ స్పష్టం తెలిపారు.

ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య


వసీం (ఫైల్)

చిట్యాల, అక్టోబరు 9: ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూకల్లు గ్రామానికి చెందిన ఎం.డి.వసీం (25) తల్లిదండ్రులు కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. డిష్, చికెన్ సెంటర్ నడుపుకుంటూ అతడు జీవనం కొనసాగిస్తున్నాడు. ఏడాదిన్నర క్రితం నైన్‌పాక గ్రామానికి చెందిన రజియాతో వివాహం జరిగింది. రెండు నెలల క్రితం కుమారుడు జన్మించడంతో రజియా పుట్టింటికి వెళ్లింది. బుధవారం సాయంత్రం వసీం సోదరుడు రషీద్ ఇంటికి వచ్చి చూడగా గదిలో ఫ్యాన్‌కు అతడు వేలాడుతూ కనిపించాడు. దీంతో రషీద్ కేకలు వేయగా చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే వసీం మృతి చెంది ఉన్నాడు. మృతుడి సోదరుడు రషీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. వసీం ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

బొగ్గు లారీ ఢీకొని సెక్యూరిటీగార్డు మృతి


శ్రీకాంత్ (ఫైల్)

మల్హర్, అక్టోబరు 9 : బొగ్గు లారీ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామానికి చెందిన గొడిశెల శ్రీకాంత్ (32) మల్హర్ మండలం తాడిచర్ల ఓసీపీలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. తాడిచర్ల గ్రామంలోనే నివాసం ఉంటున్నాడు. మండలంలోని చిన్నతూండ్లకు అత్తగారి ఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మల్లారం చెరువు వద్ద బొగ్గులారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. బొగ్గు లారీ వల్లె ప్రమాదం జరిగిందని, తమకు న్యాయం చేయాలని తాడిచర్ల-కొయ్యూర్ రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న కాటారం సీఐ నాగార్జునరావు అక్కడికి చేరుకొని బాధితులతో చర్చించారు.